NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త





## చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడి పై జరిగిన దాడి అమానుషం

### మహేశ్వరం నియోజకవర్గ బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు ప్రమోద్ కొటార్



నీలగిరి వార్త ప్రతినిథి ,రంగారెడ్డి జిల్లా

ప్రపంచంలోనే ఎంతో పేరుగాంచిన అందరూ వీసా టెంపుల్ అని పిలుచుకునే ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి పాదాల చెంత రోజు కైకర్యం చేసుకొనే వంశపారంపర్య ధర్మకర్తలు, ప్రధానార్చకుడు రంగరాజన్ గారిపై, నేను ఏదో శ్రీరామ రాజ్య స్థాపన చేస్తాను, హైందవ ధర్మ పరిరక్షణ చేస్తాను అని చెప్పుకుంటూ బ్రహ్మశ్రీ రంగరాజన్ గారి ఇంటికి వెళ్లి, వారిని దుర్భాషలాడుతూ, వారిపై దాడి చేయడం హేయమైన చర్య అని, ఈ మధ్యలో అర్చకులపై ఇలాంటి దాడులు జరగడం చాలా ఎక్కువగా చూస్తున్నామని ప్రభుత్వం దీనిపై తక్షణమే చర్య తీసుకునే విధంగా, అదేవిధంగా ఇకముందు కూడా ఇలాంటి సంఘటనలు పునరావడం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్ట వల్సిందిగా మహేశ్వరంనియోజకవర్గ బ్రాహ్మణ సంఘం తరపునడిమాండ్ చేస్తున్నట్లు అధ్యక్షులు ప్రమోద్ కొటార్, ప్రధాన కార్యదర్శి, వేముల రాజేశ్వరరావుఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

## సర్కారు దవాఖాన నిర్లక్ష్య వైఖరి, 108 అంబులెన్స్ యే పురుడు పోసింది



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లాలోని గాంధారి మండలం మాదవపల్లి గ్రామానికి చెందిన చింతల అఖిల 25 సం"లు ఆమెకి పురిటి నొప్పులు అధిక%శీ% ఆవడం తో 108 అంబులెన్స్ కు ఫోన్ చేశారు. జిల్లా ఆసుపత్రి కామారెడ్డి సిబ్బంది కి , ఆమె బందువులు ఎంత బతిమాలినా డెలివరీ చేయక 108 అంబులెన్స్ లో నిజామాబాద్ ఆసుపత్రి కి రాత్రి వేళ రిఫర్ చేసి పంపించారు. కాని మార్గ మధ్యంలో అంబులెన్స్ సిబ్బంది చాక చక్యంగా వ్యవరించి ఆమెకు ప్రసవం చేశారు. బిడ్డ మెడకు బొడ్డు తాడు చుట్టుకోవడంతో అతి క్లిష్ట పరిస్థితుల సమయంలో రెండవ కాన్పులో ఆడ బిడ్డ పుట్టింది. తల్లి - బిడ్డ క్షేమంగా ఉన్నారని తదుపరి వైద్య సేవల గురించి నిజామాబాద్ ఆసుపత్రి లో చేర్పించారు.108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి - ప్రభాకర్, పైలెట్ - భిక్షపతి లను కుటుంబ సభ్యులు అభినందించారు.

## రంగరాజన్ పై దాడిని ఖండించిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర ఆలయ అర్చకులు ఆలయ యూనియన్ సభ్యులు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన అర్చకులు రంగరాజన్ దాడి కలకలం రేపుతున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా వేములవాడ శ్రీపార్వతీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అర్చకులు ఆలయ యూనియన్ సభ్యులు గురువారం ప్రధాన అర్చక ఈశ్వరిగారి సురేష్ ఉప ప్రధాన అర్చక ఆలయ యూనియన్ ఉపాధ్యక్షులు చంద్రగిరి శరత్ గోపన్నగారి చందు మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చూడాలని ఆలయ అర్చకులకు రక్షణ కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు శ్రీధర్ అర్చక స్వాములు ఏఈఓ శ్రావణ్ ఆలయ పర్యవేక్షకు వరి నరసయ్య జనరల్ సెక్రటరీహకే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ్ మోడల్ స్కూల్ లో రక్తహీనత పై అవగాహన కార్యక్రమం




నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ప్రపంచ అనేమియా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం వేములవాడ పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్ లో రక్తహీనత పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు నాగమల్ల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు చీకోటి సంతోష్ కుమార్ ఆర్థోపెటిక్ డాక్టర్ జి ప్రవీణ్ మహిళా డాక్టర్లు నాగమల్ల పద్మలత డాక్టర్ లీల శిరీష ఉమెన్స్ వింగు చైర్ పర్సన్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఐఎంఏ డాక్టర్ శోభారాణి పాల్గొని రక్తహీనత వల్ల వచ్చే వ్యాధులు ఇబ్బందులు గురించి విద్యార్థులకు వివరించారు. రక్తహీనతని నియంత్రించడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఎలాంటి ఆహారపు అలవాట్లు ఉండాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. రక్తహీనత రాకుండా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు పాఠశాల కరస్పాండెంట్ బూర ఉమా రమేష్ మాట్లాడుతూ తమ పాఠశాలలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించినందుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ హరి కిషన్ తో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల ఆరాధ్యదైవం సేవాలాల్ మహారాజ్ జయంతి


### ఆయన సంక్షేమానికి ఎన్నో సేవలు

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఈ సృష్టి మీద రోజుకు ఎందరో పుడుతూ ఉంటారు, ఎందరూ గిడుతూ ఉంటారు. అందులో కొందరు మాత్రమే మహనీయులుగా అవతార పురుషులుగా ఆరాధ్యదైవాలు చరిత్ర పుట్టలో నిలిచి, చరిత్రను తిరగరాసి ఆదర్శవంతులుగా సమాజంలో నిలుస్తారు. మరికొంత మంది మాత్రం చరిత్ర సృష్టిస్తారు.. ఆ కోవకు చెందిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ తన జీవిత కాలంలో ప్రజల శ్రేయస్సును కోరుకుంటూ స్వశక్తితో జీవించే మార్గాన్ని చూపిస్తూ తండా ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలను సాంఘిక దురాచారాలను పారదొలి సమాజంలో ఉన్న నిరక్షరాస్యతను, ఆర్థిక అసమానత్వంతో కృంగిపోతున్న సమాజాన్ని రూపుమాపడానికి అనేక సంస్కరణలు ఉద్యమంలాగా చేపట్టి తండా తండా తిరిగి చైతన్యం పరుస్తూ సమాజాన్ని సన్మార్గంలో నడిపించడానికి తన జీవితాన్ని త్యాగం చేసి సమాజ సేవ కోసం అంకితం చేసిన మహనీయుడు సేవాలాల్ తన పేరులో ఉన్న సేవాభావాన్ని మాటల్లో చెప్పకుండా తాను అనుకున్న ప్రతి పనిని ఆచరణలో చేస్తూ ప్రజల మనలను పొందారు. దేశవ్యాప్తంగా ప్రజల ఆరాధ్యదైవంగా నేడు కొలువబడుతున్నారు. అందుకే నేడు వారిని ఆదర్శంగా తీసుకొని బంజారా సమాజంలో ఐక్యమత్యంగా ముందుకు సాగుతుంది అని భావించవచ్చు. సేవాలాల్ మహారాజ్ భక్తజనుల ఆరాధ్యదైవంగా దేశవ్యాప్తంగా బంజారా సమాజంలో భగవత్ స్వరూపుడిగా అవతార పురుషుడిగా సామాజిక కాంతి వీరుడుగా పూజించబడుతున్న ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆనాడు. సమాజంలో ఆ శాంతి సంక్షోభంతో ఉన్నప్పుడు తన ధర్మ బోధనల ద్వారా జాతిని ధర్మమార్గంలో నడిపించి జాగ్రత్త పరిచి బంజారా సమాజంలో ఆదర్శం ఐక్యమత్యాన్ని చూపించిన బంజారా జాతి యొక్క శక్తిని శాంతిని ఉత్సాహాన్ని ఐక్యమత్యాన్ని పెంపొందించు తపస్వి దైవం సంభూత సంపన్నుడు బంజారా జాతిని దశ దిశా నిర్దేశిస్తు సంరక్షిస్తున్న దైవం శ్రీ భగవాన్ సేవాలాల్ మహారాజ్ గారు బంజారా జాతీలో అతి చిన్న వయసులోనే తన అమూల్యమైన సందేశంతో దశ దిశా నిర్దేశస్తూ సమాజంలో అనేక సామాజిక సంస్కరణలు చేపట్టి నిరంతరం సమాజసేవ వారికి తన జీవితాన్ని త్యాగం చేసి దైవ సన్నిధి చేరుస్తున్నారు. ఆయన మార్గాన్ని ఆదేశిక సూత్రాలను పాటించి పుణ్యాత్ముల అవుదాం.సమస్త జీవకోటికి మాతృ రూపం తల్లిగా వెలసిన అమ్మ భవాని గురించి అమ్మను పూజించాలి కానీ ఫలితం ఆశించవద్దు నీ బంజారాలకు బోధించాడు. సేవాలాల్ మహారాజ్ అహింస పాపమని మత్తు ధూమపానం శాపమని హితవు పలికిన మానవుడు మహానుభావుడు బంజారా జాతికే కాకుండా యావత్ సమాజానికి ఆదర్శ పురుషుడు అయ్యాడు సేవాలాల్ మహారాజ్ ఆనాడు బంజారా జాతి పేరు ప్రతిష్టలను గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి తన జీవిత కాలంలో ఆచరణలో చూపెట్టి ప్రతి ఒకరు బంజారాలు హింస మత్తు పానీయాలకు బానిస కాకూడదని హితవు పలికాడు. ఆచరణలో బంజారా సమాజం వ్యాపారం నియమితం యుద్ధ సామాగ్రిలు, ముడి సరుకులు తరలించుడం కోసం స్థిర నివాసం లేకుండా దేశం వ్యాప్తంగా బంజారాలు ఆనాడు రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు అవసరమైన యుద్ధ సామాగ్రిని ఆయా ప్రాంతాలకు చేర వేస్తూ సంచార జీవనం సాగిస్తూ ఉండేవారు. ఆ క్రమంలో బ్రిటిష్ పాలకుల మత ప్రచారం ద్వారా బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురి అయింది. ఈ పరిస్థితుల్లో జాతి యావత్తు అంధకారంలో ఉన్నప్పుడు ఆ జాతిని సరైన మార్గంలో నడిపించుటకు కొందరు దైవ సంభూతులు ఈ భూమ్మీద జన్మిస్తారు.

సేవాలాల్ మహారాజ్ బోధనల ద్వారా బంజారా జాతిని పురోగమిస్తుంది దేవత అనుగ్రహంతో జన్మించిన వారు కారణజన్ములు వారి జన్మకు సార్థకత ప్రయోజనం ఉంటుంది. ఇలా ఒక జాతిలో ఒక మహిమానిత్వాతులు జన్మించి సమాజచే వారు దైవ సంభూతులుగా ఆరాధింపబడుతారు. అలాంటి కోవకు చెందిన భగవాన్ శ్రీ సేవాలాల్ మహారాజ్ బంజారాలకు ఆరాధన దైవముగా వెలుగొందుతున్నారు. ఈ దుర్భర స్థితిని తొలగించి సామాజిక ఇలా అనేక సంస్కరణలు ద్వారా మార్పు చేసి బంజారా లను చైతన్యపరిచి అభివృద్ధి బాటలో నడిపించుటకు సంత్ సేవాలాల్ మహారాజ్ భూమిమీద ఉద్భవించిన భగవతుని అవతారాలు ఆరాధ్యులు గురువులుగా నిలిచారు.

సమాజంలో జరుగుతున్న దురాచారాలను స్వస్తి చెపుతూ సమసమాజ స్థాపనపై అందరూ భాగస్వాములు కావాలి. ఈ క్రమంలో బంజారాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, అంతరించిపోతున్న సంస్కృతి పరిరక్షణకు అందరూ పాటుపడాలి. సేవాలాల్ స్ఫూర్తితో ఐక్య మత్యంతో పని చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా అవసరం ఉంది. కనుక ప్రతి తండాలో యువతే కథా నాయకులుగా, మార్గదర్శకులుగా తమతమ తండాల్లో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి మహాభోగ్ బండరో కార్య క్రమాన్ని నిర్వహించి. బంజారాల సంస్కృతి సాంప్రదా యాలు ప్రత్యేక భాష, వేషధారణ, పండుగలు ఆచారాలు సంప్రదాయాలతో కూడిన ఆరాధన నైవేద్యం వీటి యొక్క ఔన్నత్యాన్ని ప్రపంచ నలుమూలల చాటే విధంగా జయంతి పండుగ జరుపుకోవాలి. గిరిజనులకు మహారాజ్ సేవలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలో బంజారాల ఆరాధ్య దైవమైన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి పండుగను గుర్తించి ప్రభుత్వం అధికారికంగా చేపట్టడం బంజారా జాతికి ఆత్మ గౌరవానికి గుర్తించారని చెప్పవచ్చు. అంతేకాకుండా ప్రతి తండాల గ్రామ పంచాయతీలో సేవాలాల్ మారాజ్ బండార్ కార్యక్రమం కార్యక్రమం ఘనంగా నిర్వహించు కుంటున్నారు. సేవాలాల్



చూపిన బాటలో పయనించి తండాల్లో ప్రతి ఒక్కరు నిరక్షరాస్యులను రూపుమాపి అక్షర శాతాన్ని పెంపొందించి ప్రతి ఒక్కరు చదువుకునే లాగా అన్ని రంగాల్లో రాణించాలని యువత మన తండాలకు మనమే కథానాయకులుగా వహించి భాషా సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుంటూ జాతి ఐక్యత కోసం పాటుపడి అప్పుడే నిజమైన సేవాలాల్ మహారాజ్ జయంతికి భోగ్ బండారో, నివాళులు అర్పించిన వాళ్ళ మవుతాం. అలాగే సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో మన తండాల్లో మనమే కథానాయకులై కాలక్రమేనా పోటీ ప్రపంచంలో వస్తున్న మార్పులను పసిగట్టి బంజారా సమాజం బంజారా యువత ఆధునిక సాంకేతిక పరి జ్ఞానాన్ని తట్టుకునే శక్తి సామర్థ్యాలను పెంపొందించుకొని పోటీపడే ఆసక్తిని పెంపొందించుకొని సమాజ మార్పు కోసం సమాజంలో ఉన్న నిరుద్యోగ నిర్మూలన, ఆర్థిక అసమానతలు, నిరక్షరాస్యత నిర్మూలన, అక్షరాస్యత పెంపొందించుకోవడం వైపు అడుగులు వేస్తూనే యువత మానవనులుగా తయారు కావాలి. సమాజ పురోగతి కోసం సమాజాన్ని సన్మార్గంలో నడిపించడం వైపు ప్రయాణించాలి ఈ క్రమంలో అందరూ చదవాలి అందరూ చదువుకోవాలి అందరూ ఎదగాలి అనే సంకల్పంతో సమాజాన్ని ఒక దశ దిశ నిర్దేశిస్తూ గిరిజన తండాల్లో కూడాల్లో నిరక్షరాస్య రహిత తండాలుగా గూడాలుగా తీర్చిదిద్ది మూఢనమ్మకాలు అసాంఘిక కార్యకలాపాల రూపుమాపడానికి 286 సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఈ నియమాలు నిబంధనలు పాటించి ఎంతో పవిత్రమై సేవాలాల్ మహారాజ్ జయంతి పండుగను అంగరంగ వైభవంగా దేశవ్యాప్తంగా సేవాలాల్మారారు.జయంతి జరుపుకుంటున్నారు.

## ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదు

- వారి డిమాండ్లు నెరవేరాలని అంటే బీజేపీ బలపరిచిన అభ్యర్థి కొమురయ్య కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి
- ఉపాద్యాయ ఎమ్మెల్సీ ప్రభారి ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్
- ప్రతి ఓటరును ప్రత్యక్షంగా కలిసి బీజేపీ బలపరిచిన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయమని కోరాలి
- నిరుద్యోగులు ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి వేచి చూస్తున్నారు
- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా ప్రభారీ పెద్దోళ్ల గంగారెడ్డి





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

పట్టభద్రులు, ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా నేడు బీజేపీ జిల్లా కార్యాలయంలో కామారెడ్డి అసెంబ్లీ కి సంబంధించిన ఓటరు ఇంచార్జీల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఉపాద్యాయ ఎమ్మెల్సీ ప్రభారీ ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదనీ అన్నారు. వారి డిమాండ్లు నెరవేరాలని అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి అంటే బీజేపీ బలపరిచిన అభ్యర్థి కొమురయ్య కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలనీ ప్రతి ఓటరును కలిసి విజ్ఞప్తి చేయాలని అన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ జిల్లా ప్రభారి పెద్దోళ్ల గంగారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఓటరును ప్రత్యక్షంగా కలిసి బీజేపీ బలపరిచిన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయమని కోరాలనీ అన్నారు. గ్రామ గ్రామాన నిరుద్యోగులు ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి వేచి చూస్తున్నారనీ బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపు ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, నాయకులు శ్రీకాంత్, భరత్, నరేందర్, వేణు, బాల్ రాజు, సురేష్, అనిల్, భూపాల్, ప్రవీణ్, రమేష్, సంపత్ మరియు ఓటరు ఇంచార్జీలు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి సందర్భంగా భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందిగా ఏర్పాట్లు చేయాలి

### గత అనుభవాలు దృష్టిలో ఉంచుకొని అదనంగా పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయాలి..ఎస్పీ అఖిల్ మహాజన్..

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

మహా శివరాత్రి జాతర సందర్భంగా ప్రధాన ఆలయ ప్రాంగణంలో పార్కింగ్ ప్రదేశాల్లో ఆలయంలోకి వచ్చి వెళ్లే దారులు,క్యూ లైన్లలో కళ్యాణ కట్ట ధర్మ గుండం ఆలయ ప్రాంగణంలో చేస్తున్న ఏర్పాట్లను పోలీస్ ఆలయ అధికారులతో కలసి పరిశీలించి పలు సూచనలు సలహాలు చేసిన జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు నిర్వహించనున్న మహా శివరాత్రి జాతర వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పకడ్బందీగా జాతర ఏర్పాట్లను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు గతంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున వివిధ ప్రాంతాల నుండి వచ్చే వారి వాహనాల పార్కింగ్ నిమిత్తం గత సంవత్సరం కంటే ఎక్కువ పార్కింగ్



ప్రదేశాలు ఏర్పాటు చేయాలని పార్కింగ్ ప్రదేశాల్లో విధులలో ఉన్న సిబ్బందికి టెంట్ మంచి నీటి సదుపాయలు కలిగించాలన్నారు పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్ డైవర్షన్ల వద్ద సూచిక బోర్డ్స్ ప్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు శివరాత్రి జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రధాన అలయంతో పాటుగా అనుబంధ దేవాలయాల వద్ద పార్కింగ్ ప్రదేశాల వద్ద శివార్చన ప్రదేశంలో ట్రాఫిక్ జంక్షన్ ల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు ఎస్పీ వెంట వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ మురళి కృష్ణ సిఐ లు వీరప్రసాద్ శ్రీనివాస్ స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ ఆలయ ఈఓ వినోద్ రెడ్డి ఆలయ ఈఈ రాజేష్, డిఈ మహిపాల్ రెడ్డి ఏఈఓ శ్రవణ్ కుమార్ ఏఈ రామ్ కిషన్ రావు ఎస్ఐ లు ప్రేమనందం రాజు సిబ్బంది ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని పట్టభద్రులు భారీ మెజార్టీతో గెలిపించాలి

**-సాహు శనిగరపు యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి**

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి



ఉమ్మడి మెదక్-నిజామాబాద్- అదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సాహు పేర్కొన్నారు అదేవిధంగా గ్రామ గ్రామానా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు నరేందర్ రెడ్డి కి అత్యధికంగా ఓట్లు పడేలా సమిష్టిగా కృషి చేయాలని కోరారు. నరేందర్ రెడ్డి గెలుపునకు తన శాయశక్తుల అహర్నిశలు పాటుపడతారని పేర్కొన్నారు మీడియాతో మాట్లాడుతూ విద్యావేత్త విద్యా వ్యవస్థ పై పట్టు కలిగిన నరేందర్ రెడ్డి కి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు పట్టం కట్టాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు నిరంతరం అండగా నిలుస్తున్నదని తెలిపారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ ఉపాధి కల్పనకు అత్యంత ప్రాధాన్యం కల్పిస్తున్నారని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే నిరుద్యోగ సమస్య పట్టభద్రులు సమస్యలు పరిష్కారం అవుతాయని, ఇందుకోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు పట్టభద్రులంతా సహకరించాలని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలకులు నిరుద్యో గులను అవసరానికి వాడుకొని వదిలేశారని మండిపడ్డారు. అలాగే బిజెపి నాయకులు పట్టభద్రుల సమస్యలను ఏ ఒక్కటి పరిష్కరించలేదని విమర్శించారు. ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికలు రాగానే బీఆర్ఎస్, బిజెపి నేతలు కొత్త కొత్త హామీలు ఇస్తూ పట్టభద్రులపై తెగ ప్రేమ ఉలకబోస్తున్నారని పేర్కొన్నారు. వారు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు నమ్మే పరిస్థితులు లేరని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో 55 వేల ఉద్యోగాలను భర్తీ చేశారని పేర్కొన్నారు. ఒక్క ఏడాదిలో ఏ రాష్ట్రంలోనూ ఇలా ఉద్యోగాలు కల్పించిన దాఖలాలు లేవు అని తెలిపారు. కమిట్మెంట్ ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి అత్యంత ప్రాధాన్యమిస్తున్నదని పేర్కొన్నారు. పట్టభద్రులు, నిరుద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తమకు న్యాయం జరుగుతుందని భావిస్తున్నారని చెప్పారు. ఈ మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని గెలిపించేందుకు పట్టభద్రులు కంకణబద్ధులై ఉన్నారని సాహు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంతోనే నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్, బిజెపి మోసపూరిత హామీలను, ప్రకటనలను నిరుద్యోగులు, పట్టభద్రులు నమ్మవద్దని సాహు సూచించారు.

## జిల్లా రవాణా శాఖ కార్యాల యంలో వాహన దారులకు కనీస వసతులు కల్పించాలి

**మెదక్ పట్టణ బిఆర్ఎస్ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు**

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 13:



మెదక్ పట్టణంలోని జిల్లా రవాణా శాఖ (ఆర్టీవో) కార్యాలయంలో వాహన దారులకు కనీసం త్రాగడానికి మంచినీళ్లు కూడా లేకుండా ఉండడం చాలా దారుణమని మెదక్ పట్టణ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో తీవ్రమైన ఎండలో నిలబడడం చూడటం వాహనదారులు వాహనాల రిజిస్ట్రేషన్‌కు, వాహనాల లైసెన్సుల కోసం మెదక్ జిల్లాలోని నలుమూలల ప్రాంతాల నుండి ఆడపడు చులను తీసుకొని వచ్చి వాహనాల రిజిస్ట్రేషన్ కోసం ఎండలో నిలబడడం చాలా బాధాకరమని ఆయన అన్నారు.కనీసం త్రాగునీటి వసతులు లేకుండా కూడా ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరమని ఆయన తెలిపారు.ప్రభుత్వానికి వాహనాల రిజిస్ట్రేషన్ ల కోసం డ్రైవింగ్ లైసెన్స్ ల కోసం వేల రూపాయలు ప్రభుత్వం టాక్స్ ల రూపంలో చెల్లిస్తే రోజుకు లక్షల రూపాయలు చెల్లిస్తున్న వాహనదారులకు కనీస వసతులు కల్పించకుండా ఎండలో కూర్చోబెట్టడం వాహనదారులకు కనీస మర్యాద లేకుండా 100 మీటర్ల దూరం తరిమికొట్టడంతీవ్రమైన ఎండలు మండిపోతున్నందున తక్షణమే రవాణా శాఖ జిల్లా అధికారులు (ఆర్టీవో)వాహన దారులకు కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం.ఇట్టి విషయాన్ని త్వరలోనే జిల్లా కలెక్టర్ దృష్టికి బిఆర్ఎస్ పార్టీ తరపున ఫిర్యాదు చేస్తామని ఆయన అధికారులకు సమాచారం ఇచ్చారు.

## రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలి: ఏఎస్పీ చైతన్య రెడ్డి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలని కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి అధికారులకు సూచించారు. తన కార్యాలయంలో నేషనల్ హైవే అథారిటీ జిఎంఆర్, ఆర్ అండ్ బి ఏఈ, వెహికల్ మోటార్ ఇన్స్పెక్టర్, కామారెడ్డి ఆర్టీసీ అధికారులతో సమావేశం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తగు సూచనలను చేశారు. బ్లాక్ స్పాట్లలో ఇకముందు ప్రమాదాలు జరగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రూరల్ సీఐ రామన్, బికనూర్ సిఐ సంపత్, ఎస్ఐ లు ఆంజనేయులు రాజు పాల్గొన్నారు.

## ఇందిరా అనాధవృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 13



మునగాల:మండలపరిధిలోని ముకుందా పురం గ్రామం లో ఉన్న ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో కోదాడ మండలం కాపుగల్లు గ్రామానికి చెందిన నల్లూరి లక్ష్మయ్య మూడవ వర్ధంతి సందర్భంగా, వారికుమారుడు నల్లూరి రవి.ఆశ్రమంలో ఉన్న అనాధలకు వృద్ధులకు మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ, ఇలా మానాన్నగారి వర్ధంతి సందర్భంగా ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని. ఆడంబరాలకు పోయి. అనవసరమైన ఖర్చులు పెట్టే బదులు ఇలా నిరాధారణకు గురైన వారికి ఇలాంటి వర్ధంతులు. పుట్టినరోజులు వివాహ వార్షికోత్సవ సందర్భంగా,ఇలాంటి ఆశ్రమంలో ఉన్న వృద్ధుల మధ్య జరుపుకోవడం వల్ల వారికి మంచి ఆహారాన్ని అందించిన వారమవుతామని అదే విధంగా వారికి కూడా మానసిక ప్రశాంతత లభిస్తుందిఅనిఅన్నారు,ఈ కార్యక్రమంలో, నల్లూరి రవి సునీత దంపతులు వారి పిల్లలు గణేష్, నిఖిత,లక్ష్మయ్య,కూతురు పంగులూరి రాధ, ప్రసాద్, దంపతులు ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి, పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో స్టేజ్ -02 అధికారుల పాత్ర కీలకం





**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, డిపిఓ యాదయ్య,ఆర్డీవో రమాదేవి**

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 13:

మెదక్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం జడ్పిటిసి ఎంపిటిసి,సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి.స్టేజ్-02 రిటర్నింగ్ ఆఫీసర్స్ శిక్షణా కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పక్కా ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నామని గ్రామ పంచాయతీ ఎన్నికలలో స్టేజ్ -02 అధికారులు కీలకంగా వ్యవహరించాలని ఈయనే కౌంటింగ్ చేసి ఫలితాలు ప్రకటించే అధికారిగా ఉంటార న్నారు.పోలింగ్ ముందు రోజు,పోలింగ్ రోజు కౌంటింగ్ రోజు నిబద్ధతతో పని చేయాలని తెలిపారు.పోలింగ్ కేంద్రాల్లో వసతులను పరిశీలించుకోవాలని,పోలింగ్ కేంద్రాలను పరిశీలించుకుని మౌలిక వసతులు సరిగా ఉన్నాయా లేదా లేకపోతే సంబంధిత ఎంపీడీవో దృష్టికి తీసుకుని వెళ్లి తద్వారా చర్యలు చేపట్టాలన్నారు. రెండో రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లతో విధులు నిర్వహించే వారితో వెళ్లి పోలింగ్ కేంద్రాల్లో ఉండి మరుసటి రోజు ఎన్నికల నిర్వహించుకుని వార్డ్ వైజ్ , కౌంటింగ్,సర్పంచ్ కౌంటింగ్ చేసి ఉపసర్పంచిని ఎన్నిక చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు,ఎన్నికల నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ వార్డ్ మెంబర్స్,సర్పంచ్ ఎంపికలో ఎలాంటి పొరపాట్లు తావు లేకుండా పక్కా ప్రణాళికతో వ్యవహరించాల్సిన బాధ్యత ఉంటుందన్నారు.ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ నగేష్,ఆర్డీవో రమాదేవి,జడ్పీ సీఈఓ ఎల్లయ్య,డిపిఓ యాదయ్య,విద్యాశాఖ అధికారి రాధాకిషన్,సైన్స్ అధికారి రాజిరెడ్డి,సంబంధిత స్టేజ్-02అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ చెకప్ పేరుతో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో ఉన్న ప్రజా ధనాన్ని దుర్వినియోగం

**భవన నిర్మాణ కార్మిక సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు**





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో భవన నిర్మాణ కార్మిక సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి.రాములు మాట్లాడుతూ లేబర్ కార్డులు ఉన్న వారికి హెల్త్ చెకప్ పేరుతో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో ఉన్న ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆ చేసిన పరీక్ష రిపోర్టులు వేరే హాస్పిటల్లో కి పోతే పక్కన పారేస్తున్నారని మళ్ళీ టెస్టులు చేస్తున్నారని అన్నారు.1996 లో కొట్లాడి తెచ్చుకున్న లేబర్ కార్డుల చట్టం గత ప్రస్తుత బీజేపీ ప్రభుత్వాల వల్ల 44 చట్టాలు రద్దయి 4 కోడ్ లుగా విభజించబడి కనీస వేతన చట్టం లేక నిత్యావసరాల మీద జీఎస్టీ వేయడం గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడంతో ధరలు పెరిగి కార్మికులు తమ కొనుగోలు శక్తిని కోల్పోతున్నారని అన్నారు లేబర్ కార్డుల విధానంలో ఆన్లైన్ విధానం తీసుకు రావడం మూలంగా ఫింగర్ ప్రింట్ రాక ఆన్లైన్ రావడం లేదని వెంటనే ఆన్లైన్ రద్దు చేసి పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలని కార్మికులకు అందించే బెనిఫిట్స్ అందించాలని సహజ మరణంపై 5 లక్షలు ఆక్సిడెంట్ కు 10 లక్షలు డెలివరీ 50 వేలు మ్యారేజ్ 1 లక్ష,55 ఏండ్లు నిండిన కార్మికులకు 5 వేల పెన్షన్ ఇవ్వాలని మెడికల్ టెస్టుల పేరుతో జరుగుతున్న దోపిడిని కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంగం జిల్లా అధ్యక్షులు గాజుల పోశెట్టి కోరేపు శ్రీను మల్లేశం రాజయ్య తదితర కార్మిక సంగం నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ సదస్సును జయప్రదం చేయండి

**- ఫిబ్రవరి28న, ఢిల్లీలో జరిగే జాతీయ సదస్సును జయప్రదం చేయండి.**

**- సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ పిలుపు.**



పాసిస్ట్, కార్పొరేట్, మతోన్మాద్ధ విధానాలకు వ్యతిరేకంగా డిల్లీలో జాతీయ సదస్సు నిర్వహితున్నట్లు కార్యక్రమంను విజయవంతం చేయాలని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు %ూ%. రామకృష్ణ పిలుపును ఇచ్చారు. ఫిబ్రవరి28-2025న, ఢిల్లీలో జరిగే జాతీయ %=%సదస్సును నిర్వహిస్తున్నట్టు అయన పేర్కొ న్నారు. గురువారం నాడు కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల పార్టీ కార్యాలయంలో సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు %ూ%. రామకృష్ణ మాట్లాడుతు: ప్రస్తుతం దేశంలో పాసిస్ట్ మతోన్మాద్ధ %దీభీ% తమ దాడుల్ని ఎక్కుపెట్టిందని, మతం పేరట విడదీసి రెచ్చగొట్టే రాజకీయాలను అవలంబభిస్తుందనీ ఆయన అన్నారు. దేశంలో ప్రజలు ఎదురకొంటున్న సమస్యలను పరిష్కరించకుండ మతం పేరట చిచ్చు పెడుతుంది అన్నారు. సెక్యులర్ భావాలపై, ప్రజాస్వామిక శక్తులపై తమ దాడులను ఎక్కుపెట్టిందని దేశప్రజలు సంఘటితంగా పాసిస్ట్,మత వాద రాజకీయ పార్టీ అయినా బిజెపి, ఆర్ఎస్ఎస్‌లకు వ్యతిరేకంగా సంఘటితంగా పోరాడాలి అని ఆయన పిలుపును ఇచ్చారు. అందులో భాగంగానే ఢిల్లీలో ఫిబ్రవరి 28-2025న, జాతీయ స్థాయి సదస్సును నిర్వహిస్తున్నాం అన్నారు.
కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యూ. రాష్ట్ర కార్యదర్శి జి. సురేష్, సిపిఐ (ఎం. ఎల్) మాస్ లైన్ కామారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు ఏ. ప్రకాష్, పివైఎల్ రాష్ట్ర నాయకులు అనిస్ స్థానిక నాయకులు నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అంకిత భావంతో పని చెయ్యాలని, సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవాలి

**అర్మడ్ రిజర్వు డిఎస్పి యాకూబ్ రెడ్డి**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

విధి నిర్వహణలో అంకిత భావంతో పని చెయ్యాలని, సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవాలి అని కొత్తగా వచ్చిన ఆర్మడ్ రిజర్వు కానిస్టేబుల్ పోలీసులకు ఒక రోజు అనుభవజ్ఞులైన జిల్లా పోలీస్ అధికారులతో శిక్షణ ఏర్పాటు అర్మడ్ రిజర్వు డిఎస్పి యాకూబ్ రెడ్డి వెల్లడించారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో నూతనంగా వచ్చిన ఆర్మడ్ రిజర్వు పోలీసు కానిస్టేబుల్ కు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఒక రోజు శిక్షణ ఇవ్వడం జరిగింది శిక్షణ ముఖ్య ఉద్దేశం కొత్తగా పోలీస్ శాఖ వచ్చిన కానిస్టేబుల్లు వివిఐపి విధులు ఎలా నిర్వర్తించాలి, ప్రజలతో ఎలా మెలగాలి, బందోబస్తు డ్యూటీ కి వెళ్ళినప్పుడు డ్యూటీ ఎలా చేయాలి, శాంతి భద్రత విఘాతం కలిగించే మరియు ప్రజలతో ఏ విధంగా నడుచుకోవాలి అనే విషయాలపై జిల్లాలోని అనుబావజ్ఞులైన పోలీస్ అధికారులతో అవగాహన శిక్షణ కార్యక్రమం చేపట్టడం జరిగింది అని అర్మడ్ రిజర్వు డిఎస్పి యాకూబ్ రెడ్డి తెలిపినారు.
ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్మడ్ రిజర్వు డిఎస్పి యాకూబ్ రెడ్డి , ఆర్ఐలు సంతోష్ కుమార్, నవీన్ కుమార్, కృష్ణ, సిఐ లు చంద్రశేఖర్, తిరుపతయ్య, నరేష్, రామన్ మరియు ఎస్ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.



## అన్ని పోలీస్ స్టేషన్లలో కొత్తగా నియామకం అయిన పోలీస్ సిబ్బందికి రెండు రోజులపాటు శిక్షణ

**అదనపు ఎస్పీ ఎస్ మహేందర్**





నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:దుర్గేష్ ఫిబ్రవరి 13:

మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యలయంలో జిల్లా ఎస్.పి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.యస్.ఆదేశానుసారంగా జిల్లాలోని అన్నీ పోలీస్టేషన్లలో కొత్తగా నియామకం అయిన పోలీస్ సిబ్బందికి రెండు రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమం జిల్లా ఆధనపు ఎస్పి ఎస్.మహేందర్ ఆద్వర్యంలో ప్రారబించడం జరిగింది.ఈ సందర్బంగా జిల్లా అదనపు ఎస్పి ఎస్ మహేందర్ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో పోలీస్ డిపార్ట్మెంట్ కు సంబందించిన సి సి టి ఎన్ ఎస్,ఈ-సాక్ష్య, దర్పన్, సి ఈ ఐ ఆర్.పోర్టల్, ఐ ఆర్ ఏ డి,సైబర్ అవేర్నెస్, ఈ చాలన్ వంటి సంబందిత అప్లికేషన్స్ పైన రెండు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు.నేర దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని సాధ్యమైనంత వరకు ఉపయోగించుకొని తక్కువ సమయంలో సులభ మార్గంలో నేరాలను శోదించవచ్చు అని అన్నారు.ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా విదులను సమర్ద వంతంగా నిర్వహించడానికి సంబంధిత అధికారులకు సహాయకరంగా ఉండడానికి తోడ్పడుతుంది అని తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమంలో డిసిఆర్ బి. ఇన్స్ పెక్టర్.మధు సూధన్ గౌడ్,సిసిటిఎన్ ఎస్.సిబ్బంది అనిల్, సిద్దు,రవితేజ,ఐటి కోర్ సిబ్బంది విజయ్,మహేందర్ గౌడ్,వెంకట్ గౌడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల సన్నిహాక సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో దువ్వాస్ బాంక్విట్ హాల్ లో మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా.వూట్కూరి నరేందర్ రెడ్డి తో కలసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ అభ్యర్థిని ఎమ్మెల్సీ ఎన్నికలలో భారీ మెజార్టీతోని గెలిపించాలని ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త నరేందర్ రెడ్డి గెలుపు కోసం పనిచేయాలని ఆది శ్రీనివాస్ తెలిపారు ఈ కార్యక్రమం లో నియోజకవర్గం కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచులు కౌన్సిలర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహావీరచక్ర సంతోష్ బాబు ప్రాణత్యాగం యువతకు స్ఫూర్తి కావాలి



నీలగిరి వార్త, సూర్యాపేట:-

మహావీర చక్ర కల్నల్ సంతోష్ బాబు ప్రాణ త్యాగం యువతకు స్ఫూర్తి కావాలని ఆయన సతీమణి బిక్కు మల్ల సంతోషి తెలిపారు. గురువారం మహావీరచక్ర కల్నల్ సంతోష్ బాబు 42వ జయంతి సందర్భంగా వాసవి క్లబ్, వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బ్లడ్ క్యాంపును ప్రారంభించారు. పేదలకు అన్నప్రసాదం నిర్వహించి మాట్లాడారు. కల్నల్ సంతోష్ బాబు స్ఫూర్తిని, ఆయన ఆశయాలను నెరవేర్చటానికి ముందుంటామని వాసవి క్లబ్స్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఆయన ఆశయాలను మీరందరూ ఎప్పుడు ఇలాగే గుర్తుంచుకొని ముందుకు తీసుకు వెళుతూ, మంచి కార్యక్రమాలు నిర్వహించాలని ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సూర్యాపేట జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు తోట శ్యాంప్రసాద్ మాట్లాడుతూ కల్నల్ సంతోష్ బాబు వీరమరణం పొంది ఐదు సంవత్సరాలు గడిచిన సందర్భంగా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా రక్తదాన శిబిరంలో యువత ఎక్కువగా పాల్గొనడం అభినందనీయమన్నారు. వారి ఆశయ సాధనలో యువత ఆలోచన స్ఫూర్తిని పెంపొందించుకొని ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి యూత్ క్లబ్ రీజియన్ సెక్రెటరీ యామా సంతోష్, యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ, వాసవి క్లబ్ అధ్యక్షులు మంచాల శ్రీనివాస్, సింగిరి కొండ రవీందర్, పబ్బతి వేణుమాధవ్, బిక్కుమల్ల కృష్ణ, పబ్బతి ప్రవీణ్ కుమార్, గుమ్మడ వెల్లి శ్యాంసుందర్, మిర్యాల సుధాకర్, మైలవరపు సతీష్, చల్లా లక్ష్మయ్య, తల్లాడ శ్రీనివాస్, గుండా శ్రీధర్, పీవీ లక్ష్మీనారాయణ, శ్రీరంగం రాము, రతన్ తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా కోర్టులో జడ్జిపై చెప్పు విసిరిన ముద్దాయి..

**పోక్సో కేసులో ఒక వ్యక్తికి జీవితఖైదు...**

**తనను దోషిగా ప్రకటించడాన్ని జీర్ణించుకోలేక చెప్పు విసిరిన ముద్దాయి...**

**నేరస్తుడిని చితకబాదిన న్యాయవాదులు..**



కూకట్ పల్లి ఫిబ్రవరి 13 నీలగిరి వార్త
హైదరాబాద్ లోని రంగారెడ్డి జిల్లా కోర్టులో ఊహించని పరిణామం చోటు చేసుకుంది. పోక్సో కేసులో జడ్జి తనకు జీవిత ఖైదు శిక్ష ప్రకటించడంతో జీర్ణించుకోలేకపోయాడు. పోక్సో కోర్టు జడ్జిపై చెప్పు విసిరాడు. జరిగిన ఘటనతో అక్కడున్న వారంతా షాక్‌కు గురయ్యారు. కోర్టులో ఉన్న న్యాయవాదులు నేరస్తుడిని పట్టుకుని చితకబాదారు. అనంతరం పోలీసులకు అప్పగించారు.

# కొండ దేవన్న అధ్యక్షతన సోమాజిగూడ ప్రెస్క్లబ్లో బీసీ కులాల సమగ్ర సర్వే పై రౌండ్ టేబుల్ సమావేశం

శేరిలింగంపల్లి నీలగిరి వార్త
సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బీసీ కులాల సమగ్ర సర్వే బీసీ మేధావుల, కుల సంఘాల, బిసి పెద్దల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. శ్రీ కొండ దేవన్న అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ముఖ్య అతిథిగా,జాతీయ బీసీ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, ప్రముఖ జర్నలిస్ట్ తెలంగాణ విట్టల్ తెలంగాణ రాష్ట్ర ప్రముఖ నాయకుడు సర్పంచిల సంఘం ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు భూమన యాదవ్ తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ పెద్దలు పాల్గొన్నారు . ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ నాయకులు పెద్దలు పాల్గొని భవిష్య ప్రణాళిక బీసీలకు జరుగుతున్న అన్యాయంపై పోరాటం గురించి చర్చించి రాష్ట్రవ్యాప్తంగా బీసీ కులాలను కుల సంఘాలను అందరిని ఏకం చేసి ఐకమత్యంతో ప్రణాళిక బద్ధంగా పోరాటం చేద్దామని చెప్పడం జరిగింది రామచంద్ర యాదవ్ తన సందేశంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42% రిజర్వేషన్ ఇస్తామని వాగ్దానం చేసి ఇప్పుడు మాట మార్చి కాంగ్రెస్ పార్టీలో 42 శాతం సీట్లు ఇస్తామనడం బీసీలకు అన్యాయం చేయడమే రాహుల్ గాంధీతో పాటు సోనియాగాంధీ ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇస్తామని ఎన్నో సభలలో వాగ్దానం చేయడం జరిగింది కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42% బీసీలకు రిజర్వ్ చేస్తూ అసెంబ్లీలో బిల్లు పెట్టి తీర్మానం చేయాలి అదేవిధంగా స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించి జీవో జారీ చేయాలి ఆ కాపీని కేంద్ర ప్రభుత్వానికి పార్లమెంటుకు రాష్ట్రపతికి పంపించాలనికోరారు. అప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేము నమ్ముతాం రామ్ చంద్ర యాదవ్ కొన్ని ప్రతిపాదనలను రౌండ్ టేబుల్ సమావేశం పెద్దల ముందు ఉంచారు కులగ ణ సర్వే ప్రామాణికంగా జరగలేదు బీసీలను తక్కువ జనాభా చేసి చూపించారు హిందూ బీసీలు ముస్లిం బీసీలు అని విడదీసి చెప్పడం అన్యాయం కుల గణన తప్పులతడకగా ఉన్నందున సరిచేసి సమగ్ర కుల గణన సర్వే నిజాయితీగా మా జనసంఖ్యను తేల్చి చెప్తేనే కాంగ్రెస్



ప్రభుత్వాన్ని నమ్మడం జరుగుతుందని చెప్పారు ముఖ్యంగా బీసీలకు గత 70 సంవత్సరాల నుంచి జరుగుతున్న అన్యాయం ఎండగడుతూ మనం బీసీలు ఏకమవుదాం ఐకమత్యంతో పోరాడి రాజ్యాధికారం సాధిద్దామని పెద్దలకు అభిమానులకు ప్రజానీకానికి రామచంద్ర పిలుపునిచ్చారు కుల సంఘాలు నాయకులు కార్యకర్తలు మొదటగా ఏకమై ఒక నాయకున్ని ఎన్నుకొని కన్వీనర్ గా చేసుకోవాలని అదేవిధంగా అన్ని కుల సంఘాలు అన్ని బిసి కులాలను రప్పించి ఒప్పించి నాయకుల ద్వారా జేఏసీగా ఏర్పడి జేఏసీ చైర్మన్ కార్యదర్శి వైస్ చైర్మన్ ను ఎన్నుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేసి మన బీసీ రిజర్వేషన్ పాలసీయే కాకుండా అధికారమే అంతిమ లక్ష్యంగా అధికారం హస్తగతం చేసుకొనె వరకు విప్లవ రూపంలో పోరాటం చేద్దామని బీసీ లందరికీ బేరి రామచంద్ర పిలుపునిచ్చారు ఇకముందు అగ్రకులాలను మనం నిందించడం మాని తిట్టడం అవసరం లేదు మన కులాల్లో కూడా ఉన్నవాళ్లను ఎవ్వరిని నిందించే అవసరం లేదు భవిష్య ప్రణాళిక తయారు చేసుకొని ప్రణాళిక బద్ధంగా రాజ్యాంగం కు లోబడి మన ఓట్లు మనం వేసుకొని మనమెంతో మనకంత అధికారం లో భాగస్వామ్యం కావాలి అదేవిధంగా సంక్షేమ పథకంలో రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా బీసీలకు వాటా తీసుకోవాలి. దామాషా పద్ధతిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీస్ మరియు ఓసీలకు కూడా జనాభా ప్రకారం బడ్జెట్లో ప్రతి దాంట్లో న్యాయం జరిగే విధంగా కేటాయింపులు కల్పించాలి రాజ్యాధికారం సాధనే మన ముందున్న అంశం ఎంపీ ఎమ్మెల్యేలకు అదేవిధంగా రాబోవు స్థానిక సంస్థ ఎన్నికల్లో సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి చైర్మన్ పదవిలలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం న్యాయం జరిగే విధంగా మన ఓట్లు మనం వేసుకుందాం బీసీలందరూ ఒకటై ఓట్లు వేసుకుంటే మనకు న్యాయం జరుగుతుంది. మనకు న్యాయం జరిగే వరకూ పోరాడుతూనే ఉంటాం.ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా ఎట్టి పరిస్థితుల్లోనైనా బీసీలకు న్యాయం చేయాల్సిందే. తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల సంఘం అధ్యక్షులు సౌదారి భూమన్న అధ్యక్షులు శంకర్, మహేందర్ తోట శ్రీనివాస్ బాలమణి ఎం .లింగం బీసీ ఐక్యవేదిక కార్యదర్శి, బత్తుల సిద్దేశ్వర, సతీష్, శ్రీనివాసరావు బీసీ సంఘాల నాయకులు అధ్యక్ష కార్యదర్శులు పెద్దలు మేధావులు పాల్గొని రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతంగా ముగించడం జరిగింది.

# అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి సహాయం చేసిన ఉడుత సంగీత మహేందర్




కూకట్ పల్లి ఫిబ్రవరి 13 నీలగిరి వార్త
ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామ కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని ఉడుత రాజు గత కొన్ని రోజులుగా ఆనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఐదు రోజుల క్రితం మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడుత సంగీత మహేందర్ ఉడుత రాజు కుటుంబాన్ని పరామర్శించి వారికి కాంగ్రెస్ పార్టీ నుండి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చి తన తరఫునుండి 50 కేజీల బియ్యం సహాయం చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఉడుత సంగీత మహేందర్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులంతా ఎల్లవేళలా వారి అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పనిచేసిన ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ సోషల్ మీడియా మండల ప్రెసిడెంట్ ఉడుత రాజేందర్ మండల యూత్ నాయకులు ఉడుత మాధవ్ కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని న్యాతకానీ ప్రదీప్ ఎస్ కే అశోక్ ఓదెల నాగరాజు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కళ్యాణ మండప ముఖద్వారా ప్రతిష్టాపన మహోత్సవం

**వైభవంగా కళ్యాణ మండపం ముఖద్వారా ప్రతిష్టాపన**

**ఇప్పటివరకు సహకరించిన సహకరించాల్సిన దాతలు ముందుకు రావాలి**

**కళ్యాణ మండపానికి సహకరించాలి**

**కళ్యాణ మండప అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుంది**

దేవరకొండ నీలగిరి వార్త
దేవరకొండ శివాలయం గీతా మందిర ప్రాంగణంలోని ఏసీ కళ్యాణ మండపం ముఖ ద్వారం ప్రతిష్టాపన కార్యక్రమం గురువారం ఉదయం 11 గంటలకు వేదమంత్రోచ్చారణలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు కార్యదర్శి కోశాధికారి లతో పాటు ట్రస్ట్ కమిటీ సభ్యులు



హాజరు కాగా దేవాలయ ప్రధాన అర్చకులు సురభి కృష్ణమూర్తి ముఖద్వార దర్వాజాకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ పి ఎస్ టి లు మాట్లాడుతూ కళ్యాణ మండప అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.కళ్యాణ మండపం మరింత అభివృద్ధి చెందడం కోసం గతంలో విరాళాల రూపకంగా రాసినటువంటి దాతలు సకాలంలో కళ్యాణ మండపానికి చెల్లించాలని నూతనంగా నిర్మాణం కోసం దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించాలని వారు పేర్కొన్నారు. అనతి కాలంలోనే కళ్యాణ మండపాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురాగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బిక్కుమాళ్ళ బాల నరసింహ, దేవాలయ అధ్యక్షులు పానుగంటి మల్లయ్య, ప్రధాన కార్యదర్శి శీల వెంకయ్య, కోశాధికారి ఇమ్మడి భద్రయ్య, ఉపాధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, బెజవాడ నరేందర్ , నీల పాండరయ్య, దొడ్డి వెంకటేశ్వర్లు, కర్నాటి పురుషోత్తం, దామెర భరతయ్య,, గోవిందు కొండయ్య ,దొడ్డి సుధాకర్, సహాయ కార్యదర్శులు సముద్రాల కృష్ణయ్య, గట్టు మోహనయ్య, సముద్రాల నరహరి,, బిక్కుమాళ్ళ లక్ష్మీనారాయణ, ముఖ్య సలహాదారులు దేవేందర్ ,సముద్రాల ప్రభాకర్,శిరందాసు కృష్ణయ్య, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు, చిలివేరు చంద్రమౌళి, నాగేశ్వరరావు,గందె మురళి, కర్నాటి శ్రీను, ముచ్చర్ల కొండయ్య ,ఆలయ ప్రధాన అర్చకులు సురభి కృష్ణమూర్తి ,మేస్త్రి మల్లయ్య ,రాము తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో స్వపరిపాలన దినోత్సవం




దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో స్వపరిపాలన దినోత్సవాన్ని గురువారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రధానమంత్రి ముఖ్యమంత్రి విద్యా శాఖ మంత్రి డివో ఎంఈఓ గా ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులుగా పాఠశాలలో విద్యార్థులకు విద్యను బోధించారు ఈ సందర్భంగా చిన్నారులను పాఠశాల హెచ్ఎం చెరుకుపల్లి రాజేష్ అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు విద్యాశాఖ మంత్రిని నియమించేది ఎప్పుడు?

**ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్ నాయక్.**

నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:
విద్యారంగాన్ని గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు. విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి అని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 నెలలు గడుస్తున్నప్పటికీ విద్యారంగానికి కనీసం ఓ ప్రత్యేక శాఖను నియమించకుండా జాప్యం చేస్తూ విద్యారంగాన్ని గాలికి వదిలేసి కేసిఆర్ అడుగుజాడల్లోనే రేవంత్ రెడ్డి ప్రయాణం చేస్తున్నాడని ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్ నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు.
గురువారం కొండమల్లేపల్లి ఎస్ఎఫ్ఐ 6వ మండల మహాసభ శ్రీ కాంతి జూనియర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం పరిస్థితి అస్తవ్యస్తంగా మారిపోయింది అని ఎటువంటి పట్టింపులు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నామమాత్రంగా వ్యవహరిస్తూ చేతులు దులుపుకుంటున్నది అని వారు కాంగ్రెస్ ప్రభుత్వం పై




ధ్వజమెత్తారు. ఒకపక్క గురుకుల విద్యాలయాల లో ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు మరణిస్తుంటే మరోపక్క ప్రభుత్వ విద్యాసంస్థలన్నింటిలో అర కొర సౌకర్యాలు, అధ్యాపకుల లేమి, మంచినీరు సమస్య, సరిపోనీ తరగతి గదులు, శిధిలావస్థలో బిల్డింగులు, అద్య భవనాల్లో విద్యాసంస్థల నిర్వహణ లాంటి లోపాలతో ప్రభుత్వ విద్యా సంస్థలు కొట్టుమిట్టాడుతుంటే ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వ చేయూత ఏమాత్రం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ విద్యాసంస్థల నిర్వహణకు ఉద్యోగుల జీతపత్యాలకు కూడా సరిపోని స్థితి ఉన్నదని ఈ సందర్భంలో ప్రతి సంవత్సరం విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే కొత్త సీసాలో పాత సార చందంగా విద్యార్థులకు పాత సమస్యలు పరిష్కారం కాకపోగా కొత్త సమస్యలు తోడై స్వాగతం పలుకుతున్నాయని అన్నారు. అంతేకాకుండా సంవత్సరాల తరబడి స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు చేయకుండా వేల కోట్ల రూపాయలను పెండింగ్ లో ఉంచి విద్యార్థులకు మొండి చేయి చూపిస్తున్నారని తెలిపారు. విద్యారంగంలో కొంతమేరకైనా సమస్యలు పరిష్కరించబడాలి అంటే కొఠారి కమిషన్ సూచించిన మేరకు రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయించి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగం పట్ల చిత్తశుద్ధి చాటుకోవాలని వారి డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రిని నియమించాలని, విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈనెల 19,20 తేదీలలో నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే జిల్లా మహాసభలో నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం కోసం నల్గొండ పట్టణ కేంద్రంలో జరిగే 45వ మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు. అనంతరం నూతన ఎస్.ఎఫ్.ఐ మండల కమిటీని అధ్యక్ష కార్యదర్శులు కే. నాతనియల్, నేర్లపల్లి జై చరణ్ తో పాటు 16 మందితో ఏకగ్రీవంగా కమిటీ ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ సిద్దు విజయ్, శివసాయి, మురళి, త్రిష, శైలేజా, పూజ, కొర్ర దేనిష్, శరత్, రాము, నందిని, తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావుని కలిసిన రాష్ట్ర యువజన నాయకుడు పెరుమల్ల సతీష్



నీలగిరి వార్త పాలకీడు
పాలకీడు మండలం ఎల్లాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు పెరుమల్ల సతీష్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పిలుపు మేరకు హైదరాబాద్ లోని హరీష్ రావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. సోషల్ మీడియాలో చాలా బాగా మాట్లాడుతావు అని హరీశ్ రావు సతీష్ ని అభినందించాడు. కష్టకాలంలో పార్టీకి అండగా ఉంటున్న మీకు పార్టీ మిమ్మల్ని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటుంది అని అన్నారు. భవిష్యత్ లో మీకు మంచి జరిగింది అని చెప్పడం జరిగింది. హుజూర్నగర్ నియోజకవర్గంలోని కార్యకర్తలకు అండగా ఉండాలని కోరుకోగా తప్పకుండా హుజుర్నగర్ పార్టి కార్యకర్తలకు అండగా ఉంటాను అని హరీష్ రావు చెప్పడం జరిగింది.

# ఎస్ వి ఆర్ ఫుడ్ కోర్టును ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



నీలగిరివార్త, కొండమల్లేపల్లి:
కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎస్ వి ఆర్ ఫుడ్ కోర్టు మరియు ఇరానీ చాయ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించినారు. యువత స్వశక్తితో ఎదగాలని సూచించారు. షాప్ యజమానికి దేవరకొండ శసన సభ్యులు నేనావత్ బలు నాయక్ శుభాకాంక్షలు తెలిపినారు. అనంతరం ఎమ్మెల్యే గారిని షాప్ యజమాని శాలువాతో సత్కరించారు. తదనంతరం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో కొలువై వున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించి, అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, %ూాజం% చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, జడ్పీటిసి సలహాదారుడు యుగంధర్ రెడ్డి, మాజి వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు కైసర్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# షేక్ మహబూబ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే



నీలగిరి వార్త, కొండమల్లెపల్లి:
కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన జనం సాక్షి పత్రిక విలేకరి షేక్ ఖాజా మొహిద్దిన్ గారి తండ్రి షేక్ మహబూబ్ అనారో గ్యంతో మరణించినారు. ఈ విషయము తెలుసుకొని దేవరకొండ శాసన సభ్యులు గురువారము గుమ్మడవెల్లి గ్రామంలోని వారి స్వగృహంలో షేక్ మహబూబ్ గారి భౌతిక కాయాన్ని నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, %ూాజం% చైర్మన్ డాక్టర్ వెణుధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు, నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి



దేవరకొండ నీలగిరి వార్త

వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి సంగంరెడ్డి సుందర్ రాజు యాదవ్ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పంకజ్ యాదవ్ నల్లగొండ బీసీ సంఘం అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ, నియోజకవర్గ అధ్యక్షులు మాడెం రాములు, యాదవ్ తెలిపారు. గురువారం స్థానిక స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల చైర్మన్గా నల్గొండ కాకతీయ హుడా చైర్మన్గా 2001 సంవత్సరంలో ఉద్యోగంలో పనిచేశారని తెలిపారు. నలగొండ జిల్లాలో 26 వేల ఉపాధ్యాయులు ఉన్నారని 21 వేల మంది ఎస్సీ ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన ఉపాధ్యాయులు ఉన్నారని వారు తెలిపారు. సామాజిక స్పృహ కలిగిన ఉపాధ్యాయులు మొదటి ప్రాధాన్యత ఓటు బీసీలకు ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఇద్దరు బీసీ వ్యక్తి ఎమ్మెల్సీగా గెలిచారని ప్రస్తుతం నలుగురు రెడ్డి సామాజిక కి చెందిన వ్యక్తులు పోటీ చేస్తున్నారని బీసీల ఐక్యత కోసం మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీర పంకజ్ యాదవ్, దుడుకు లక్ష్మీనారాయణ, మాడెం రాములు యాదవ్ ,గోగికర్ సురేష్ కుమార్, బక్కతట్ల వెంకటేష్ యాదవ్ ,కోట పవన్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎం ఎస్ క్యూబిక్ మీటర్ కొలతలు రద్దు చేయాలి: తంబాలపల్లి ఆనంద్



నీలగిరివార్త, కొండమల్లెపల్లి:

కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎన్ ఎం ఎస్, క్యూబిక్ మీటర్ కొలతలు తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాల పల్లి ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొండ మల్లేపల్లి మండలం చిన్న అడిశర్లపల్లి గ్రామంలో ఉపాధి కూలీల పని ప్రదేశంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమంలో ఆనందు మాట్లాడుతూ ఎన్ ఎం.ఎం.ఎస్ (నేషనల్ మానిటరింగ్ సిస్టం) ద్వారా పని ప్రదేశంలో కూలీల ఫోటోలు స్మార్ట్ ఫోన్స్ ద్వారా మేట్ మస్టర్ అప్లోడ్ చేస్తేనే వేతనాలు బ్యాక్ అకౌంట్లో వస్తాయి. ఇది చట్ట వ్యతిరేకమైన చర్యని వారు అన్నారు. గ్రామ ప్రాంతంలో సిగ్నల్ రాక డేటా సరిగా రాక పోవడం వల్ల ఆ రోజు వేతనాలు రాని పరిస్థితి ఉన్నది గ్రామీణ ఉపాధి కూలీలను గిరిజన ఇతర పేదలను పనికి దూరం చేసెడమే అవుతుందని అన్నారు. పనిచేయగలిగిన ప్రతి ఒక్కరికి పని చూపాలని చట్టం ఇచ్చిన మౌలిక అంశాన్ని అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. పనిచేసే వాల్లకు 300 రోజుల పని కల్పించాలని రెగ్యులర్గా వాచర్లకు పని కల్పించాలని రోజుకూలి ఉపాధి కూలీలకు 600 రూపాయలు ఇవ్వాలని, క్యూబిక్ మీటర్ విధానం ఎన్.ఎం.ఎం.ఎస్ రద్దు చేయాలని సీనియర్ మెట్లను తీసుకోవాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కావలి కృష్ణయ్య, కూలీలు సైదమ్మ కదారి నారయ్య కే లక్ష్మమ్మ, ఊరే ఈదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కరాటే వేణుకు మంత్రి పొంగులేటి అభినందన



ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరో ఫిబ్రవరి 13 :

ఇటీవల హైదరాబాద్ లో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో విజేతగా నిలిచిన ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ కరాటే మాస్టర్ వేణు ను తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందించారు. ఆయన క్యాంప్ కార్యాలయంలో గురువారం కరాటే వేణుని శాలువతో ఘనంగా సత్కరించారు.

## రిజిస్టర్‌ని కలిసిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రిన్సిపాల్: డాక్టర్ రాధిక




వరంగల్ రూరల్ నీలగిరి వార్త.

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల వరంగల్ ఈస్ట్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి. రాధిక కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి .రామచంద్ర బుధవారం రోజున వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, వరంగల్ ఈస్ట్ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలకు సంబంధించిన అకడమిక్ విషయాలు వారితో చర్చించారు. ఈ సందర్భంగా గురుకుల డిగ్రీ కళాశాల విద్య పట్ల వారు తమ సానుకూల స్పందన తెలియజేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.రాధిక మేడమ్ తో పాటు , వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. మమత , డాక్టర్ బి. శ్రీదేవి ,డాక్టర్ డి. మాధవి పాల్గొన్నారు.

## పాల్వంచలో మంత్రి పొంగులేటి పర్యటన





ఖమ్మం నీలగిరి వార్త బ్యూరోఫిబ్రవరి 13

పాల్వంచ : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్వంచ పట్టణంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా స్థానికంగా ఉన్న పెద్దమ్మతల్లి ఆలయాన్ని , శివాలయాన్ని సందర్శించారు. ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో సత్కరించారు. అదేవిధంగా స్థానిక ఫంక్షన్ హాల్లో జరిగిన బత్తుల అంజి సోదరుని కుమారుని వివాహానికి హాజరయ్యారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఇటీవల వివాహం జరిగిన నవీన్ దంపతులను కేశవాపురంలోని వారి ఇంటి వద్ద ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన చీకటి కార్తీక్ గాంధీ భవన్ లో శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసేందుకు వెళ్తూ మంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన టీం ఆధ్వర్యంలో మంత్రిని గజమాలతో ఘనంగా సత్కరించారు. డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. పలు ప్రైవేట్ కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావ్, జారే ఆదినారాయణ తదితరులు ఉన్నారు.

## నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### మున్నేరు నదీ పరివాహక ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్





ఖమ్మంనీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి -13:

ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి మున్నేరు నదీ పరివాహక ప్రాంతంలో పర్యటించి పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మంచికంటి నగర్, బొక్కలగడ్డ మున్నేరు నదీ ప్రాంతంలో కాలినడకన నడిచి ఆ ప్రాంత నివాసితులతో శానిటేషన్, త్రాగునీరు, విద్యుత్, ఉపాధి పనులు, తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఓపెన్ ల్యాండ్ లను పరిశీలించి చెత్త పేరుకొని పోకుండా ఫెన్సింగ్ ఏర్పాటుకు సంబంధిత స్థల యజమానికి తెలియజేయాలని మునిసిపల్ అసిస్టెంట్ కమీషనర్ షఫీ ఉల్లాను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ నీటీ ప్రవాహానికి అంతరాయం లేకుండా కాల్వలను శుభ్రం చేయాలని అన్నారు. డ్రైయిన్లకు ఉన్న మరమ్మత్తులు పూర్తి చేయాలని, సిసి ఏర్పాటు చేయాలని, ప్రతి ఇంటికి చెత్త సేకరణ బండి వచ్చేలా చూడాలని, 3 బ్రిడ్జిల వద్ద చెత్త అధికంగా ఉందని, వీటిని ఎప్పటి కప్పుడు శుభ్రం చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. మున్నేరు నదీ పరివాహక ప్రాంతం మహిళలతో మాట్లాడుతూ, మహిళా సంఘాలు చర్చించుకొని టైలరింగ్, వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని, వాటి గ్రౌండింగ్ కు రుణాలు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో బాగా చూస్తున్నారా, వైద్యం అందుతుందా వివరాలు తెలుసుకున్నారు. అక్కడున్న మహిళా తన అమ్మాయికి కంటి చూపు సమస్య ఉన్నదని తెలుపగా, సదరం క్యాంపులో చూపుకు సంబంధించి పరీక్షలు చేసి సర్టిఫికెట్ మంజూరు చేస్తామని అన్నారు. గతంలో వరద బీభత్సం వచ్చిందని, భవిష్యత్తులో వరద కష్టాలు పునరావృతం కావద్దంటే మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మించాలని, దీనికోసం ఎవరి ఇళ్లయినా తీయాల్సి వచ్చినా నూతన ఇండ్లు అందించిన తర్వాత తొలగిస్తామని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు మున్నేరు నదీ వద్ద శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవస్థానం దగ్గర ఉన్న సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద వద్ద కొబ్బరికాయ కొట్టారు. అక్కడ ఉన్న శివ సత్తులతో మాట్లాడుతూ, మున్నేరు వాగుకు ఇరువైపులా రిటైనింగ్ వాల్ ఏర్పాటు చేస్తున్నామని, రిటైనింగ్ వాల్ నిర్మాణం అయిన తర్వాత గద్దెల వద్ద అవసరమైన ఏర్పాట్లను పరిశీలించి, సౌకర్యాల కొరకు చర్యలు చేపడతామని తెలిపారు. ఇండ్లు లేని పేదలకు దశల వారిగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ షఫీ ఉల్లా, జవాను, మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గోవిందరాజుల స్వామి దేవస్థానంలో గర్కు స్తంభం ఏర్పాటు



వాసవి క్లబ్ ఇంటర్నేషనల్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ గుడివిల్ విసిట్లో భాగంగా డిస్టిక్ వి 101 ఏ వాసవి క్లబ్ స్మార్ట్ సిటీ వరంగల్ నందు గల గోవిందరాజు స్వామి దేవస్థానం నందు గరుకు స్తంభం ఏర్పాటు చేసినాము ఈ కార్యక్రమం నకు వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు వాసవియన్ డైమండ్ స్టార్ కే సి జి ఎఫ్ ఇరుకుల్ల రామకృష్ణ చేతుల మీదుగా ఏర్పాటు చేయడం జరిగింది గోవిందరాజస్వామి దేవస్థానము నందు ఒక ఆర్వో ప్లాంట్ గోశాల నిర్మాణమునకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నుండి మ్యాచింగ్ గ్రాంట్ ను అనుమతించినందున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు ఈ ఇందులోకి సహకరించిన వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ కార్యదర్శి వాసవి సేవా సంకల్ప కేసీజిఎఫ్ గార్లపాటి శ్రీనివాస్ కి కృతజ్ఞతలు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ స్మార్ట్ సిటీ అధ్యక్షులు వాసవియన్ అల్లంకి సంతోష్ కార్యదర్శి బల్లి నరేష్ కుమార్ కోశాధికారి బుద్ధ సతీష్ కుమార్ జోన్ చైర్మన్ ఎలగందుల రాజేంద్రప్రసాద్ రీజన్ చైర్మన్ ప్రతిభా సంకల్ప శ్రీ పుల్లూరు శ్రీధర్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వాసవియన్ గోల్డెన్ స్టార్ శ్రేయోభిలాషి తోట వైద్యనాథ్ ఇతర జిల్లా క్యాబినెట్ సభ్యులు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్‌లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

గురువారం చర్ల మండలం చింతకుంట, మొగళ్లపల్లి ఇసుక రీచ్ లను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇసుక రీచ్ లలో స్టాక్ రిజిస్టర్లు మరియు స్టాక్ పాయింట్ ను పరిశీలించారు. ఇసుక రీచ్ లో లోడింగ్ చేస్తున్న ట్రాక్టర్ మరియు లారీల లోడింగ్ వివరాలను అక్కడ పని చేస్తున్న వారిని అడిగి తెలుసుకున్నారు. ఇసుక రీచ్‌లో రోజువారీ ఎన్ని లారీలు లోడింగ్ అవుతున్నాయి అని గ్రూప్ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఇసుక రిచ్ లో ఉన్న ఇసుక నిల్వలను పరిశీలించారు. సొసైటీ సభ్యుల పని వేళలు మరియు వే బిల్లుల తనిఖీ సంబంధించిన పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనుమతుల్లేకుండా ఇక ఇసుక ఎవరైనా తీసుకువెళ్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతుల్లేకుండా ఇసుక తీసుకువెళ్లకూడదన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట చర్ల తాసిల్దార్ ఎం శ్రీనివాస్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చెల్లెమ్మా టీ ఇవ్వు...!



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 13

నేలకొండపల్లి : చెల్లెమ్మా టీ ఇవ్వు.... త్వరగా పట్టుకురా... చాలా బాగా పెట్టావ్ రా టీ .... నీ వ్యాపారంలో అంతా శుభమే జరగాలని కోరుకుంటున్నట్లు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన "బెస్ట్ టీ" షాప్ ను గురువారం మంత్రి పొంగులేటి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకుడిని అతని భార్యను అభినందించారు. చెల్లెమ్మా టీ ఇవ్వు అంటూ టీ తాగుతూ కాసేపు వారితో సరదాగా ముచ్చటించారు.

## నేలకొండపల్లి మండలంలో మంత్రి పొంగులేటి పర్యటన



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 13

నేలకొండపల్లి : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేలకొండపల్లి మండలంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా నేలకొండపల్లి మండల కేంద్రంలో ఓ టీ షాప్ ని ప్రారంభించారు. పాలడుగు పూర్ణచందర్ రావు ఇటీవల చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. భైరవునిపల్లిలో గొల్ల శ్రీను భార్య చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా చెన్నారంలో చింతనిప్పు సైదులు కుమారుని వివాహం ఇటీవల కాగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. నిండు నూరేళ్ళు చల్లగాఉండాలని ఆకాంక్షించారు.

## తుళ్లూరు బ్రహ్మయ్యకు మంత్రి పొంగులేటి జన్మదిన శుభాకాంక్షలు



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 13:

డీసీసీబీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్య పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పూల మొక్క ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో బ్రహ్మయ్య మరిన్ని రాజకీయ పదవులు అలంకరించాలని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

## తుళ్లూరు బ్రహ్మయ్యకు దయాకర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు





ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరో ఫిబ్రవరి 13:

డీసీసీబీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్య పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పూల మొక్క ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో బ్రహ్మయ్య మరిన్ని రాజకీయ పదవులు అలంకరించాలని ఆకాంక్షిస్తున్నట్లు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు.

# కాజీపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన సిపి



కాజీపేట నీలగిరి వార్త.

కాజీపేట పోలీస్ స్టేషన్ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలతో పాటు సిబ్బంది ఇన్స్ స్పెక్టర్ కార్యాలయము పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరు పోలీస్ స్టేషన్ పెండింగ్ కేసులపై సీపీ ఆరా తీయడంతో పాటు నేరాల నియంత్రణ కు తీసుకుంటున్న చర్యలను ఇన్స్ స్పెక్టర్ సుధాకర్ రెడ్డిని అడిగితెలుసుకున్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన లారీ







భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో గల దుమ్ముగూడెం మండలంలోని బైరాగులపాడు వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన లారీ.. ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి.. మృతులు చింతగుప్ప గ్రామపంచాయతీ పరిధిలోని సుజ్ఞానపురం గ్రామానికి చెందిన వారు..మృతి చెందిన వారి వివరాలు.. సుజ్ఞాన పురం గ్రామం ..భూక్యా హరిబాబు(40), భూక్యా సోమ్లా (36)

# కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా వృక్షార్చన కార్యక్రమం



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

ఫిబ్రవరి 17 న కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా వృక్షార్షన కార్యక్రమం...

పోస్టర్ విడుదల చేసిన జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు .. తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు.అపర భగీరథులు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా ఫిబ్రవరి 17న తెలంగాణ రాష్ట్రంలో హరితసేన ఆధ్వర్యంలో వృక్షార్చన కార్యక్రమం జరుగుతుందని ప్రతి ఒక్క గులాబీ సైనికుడు కేసీఆర్ అభిమానులు ప్రతి ఒక్కరు మూడు మొక్కలు నాటాలని తెలంగాణని హరితవనం గా మార్చాలని రేగా కాంతారావు పిలుపునిచ్చారు... వృక్షార్షన వాల్ పోస్టర్లను స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, హరితసేన నియోజకవర్గ నాయకులు కీసర యువరాజు, నాయకుల గుంజ ఏడుకొండలు, అయినాల రామకృష్ణ, ఇమంది నాగేశ్వరరావు, రోహిత్ పాషా,లంకపల్లి విశ్వనాద్ తదితరులు పాల్గొన్నారు.

# సమర్థవంతమైన పరిపాలనతో నగరంలో మెరుగైన సేవలు అందించాలి: జిల్లా కలెక్టర్

**15 రోజులలో షాపింగ్ మాల్స్ లో ర్యాంప్ లు ఏర్పాటు చేసేలా నోటీసులు జారీ**

**మున్సిపల్ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మంనీలగిరి వార్త బ్యూరో, ఫిబ్రవరి 1 3

ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధిలో ప్రజలకు, సమర్థవంతమైన పరిపాలనతో మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కార్యకలాపాలపై మునిసిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇన్చార్జి మునిసిపల్ కమీషనర్ డా. పి. శ్రీజతో కలిసి అధికారులతో సమీక్షించారు.పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త సేకరణ విధానం, ఖాళీ స్థలాలు, నీటి సరఫరా ప్రణాళిక, టౌన్ ప్లానింగ్, పన్ను వసూలు, ఫిర్యాదుల పరిష్కారం వంటి పలు అంశాల పై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో చెత్త పేరుకుపోతున్న 1248 ఖాళీ స్థలాలను గుర్తించడం జరిగిందని, వీటిలో ఎన్ని శుభ్రం చేశామో వాస్తవిక వివరాలతో నివేదిక అందించాలని అన్నారు. ప్రైవేటు స్థలాలలో పేరుకుపోయిన చెత్తను తొలగించడంతో పాటు మరొకసారి అక్కడ చెత్త పేరుకొని పోకుండ చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రైవేటు ఖాళీ స్థలాలకు ఫెన్సింగ్, ఇతర ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా స్థల ఓనర్లకు నోటీసులు జారీ చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో ముందుగా బేసిక్స్ ను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. డంప్ యార్డ్ వద్ద సిమెంట్ రోడ్లను ఏర్పాటు చర్యలు తీసుకోవాలని అన్నారు.కార్పోరేషన్ పరిధిలో ప్రతి రోజూ చెత్త సేకరించి, డంపింగ్ యార్డ్ కు తరలించేలా క్షేత్ర స్థాయి పరిశీలన చేసి 15 రోజులలో డివిజన్ల వారీగా ప్రణాళికలు సమర్పించాలని అన్నారు. గరం కార్పొరేషన్ పరిధిలో మార్కెట్, జ్యూస్ షాపులు, హెూటల్స్, నాన్ వెజ్ దుకాణాలు, ఫంక్షన్ హాల్స్ మొదలగు వాణిజ్య కార్యకలాపాల నుంచి చెత్త సేకరణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వ్యాపారుల నుంచి రెగ్యులర్ గా ఫీడ్ బ్యాక్ తీసుకుంటూ చెత్త సేకరణ సమయాలలో మార్పులు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి డివిజన్ లో అపరిశుభ్రంగా ఉండే ప్రాంతాలను హాట్ స్పాట్ లకు జియో ట్యాగ్ చేయాలని, కార్పొరేషన్ పరిధిలో ముందుగా 10 హాట్ స్పాట్ లను పూర్తి స్థాయిలో శుభ్రం చేసి, అక్కడ ముందు ఎలా ఉంది, తరువాత ఎలా ఉందో ఫోటోలు పెట్టాలని కలెక్టర్ తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ ప్రత్యేక డ్రైవ్ చేపట్టి పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని అన్నారు.జిల్లా ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో బృందాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. కమర్షియల్ చెత్త సేకరణలో అవసరమైన చర్యలు తీసుకునేలా చూడాలని, పారిశుధ్య నిర్వహణలో కార్పొరేషన్ కు సహకరించని వ్యాపారుల ట్రేడ్ లైసెన్స్ ను రద్దు చేసేందుకు సైతం వెనుకాడవద్దని కలెక్టర్ తెలిపారు. రాబోయే వేసవి కాలంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో త్రాగునీటి సరఫరాకు ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, నీటి లీకేజీ లను అరికట్టాలని, పైప్ లైన్ లో అవసరమైన మరమ్మత్తులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. గతంలో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు అధికంగా వచ్చిన డివిజన్ లలో వ్యాధుల నియంత్రణకు ముందుగానే ప్రణాళికలు తయారు చేసుకుని అధికారులు సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, షాపింగ్ మాల్స్, వాణిజ్య షాపుల ఆక్రమణలను తొలగించాలని, ఫుట్ పాత్ ఆక్రమణలపై నోటిసులు జారీ చేసి షిఫ్ట్ చేయించాలని అన్నారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఉన్న షాపింగ్ మాల్స్, వాణిజ్య సముదాయాలలో దివ్యాంగుల సౌకర్యార్థం ర్యాంపులను 15 రోజులలో ఏర్పాటు చేసే విధంగా నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. ర్యాంపుల నిర్మాణంలో రోడ్ల ఆక్రమణ జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.వాణిజ్య వ్యాపారాలు ఇష్టారీతిన రోడ్లపై ఫ్లెక్సీలు, హెూర్డింగులు ఏర్పాటు అవుతున్నాయని, అనుమతి లేకుండా ఫ్లెక్సీలు ప్రింట్ చేసిన ప్రింటింగ్ ప్రెస్ యాజమాన్యాలకు, వ్యాపారులకు భారీగా జరిమానాలు విధించాలని కలెక్టర్ ఆదేశించారు. జూబ్లీ, నెహ్రూనగర్, ఎన్.ఎస్.పి. కెనాల్, స్టేడియం, కోర్టు, గుంటుపల్లి సత్రం వద్ద షాప్స్ బయటికి రావడం వల్ల ట్రాఫిక్ సమస్య అధికం అవుతుందని, ట్రాఫిక్ పోలీస్, మున్సిపాలిటీ సమన్వయంతో రోడ్ల పైకి వచ్చిన షాప్స్ తొలగింపుకు నోటీసులు జారీ చేయాలని అన్నారు. వారం రోజుల పాటు అక్కడి వ్యాపారులకు సర్ది చెప్పి సామరస్యంగా పని జరిగేలా చూడాలని, వారం తర్వాత నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో రోడ్డు కట్టింగ్ అనుమతులను నిబంధనల ప్రకారం జారీ చేయాలని, అనుమతి లేకుండా రోడ్డు కటింగ్ చేస్తే వాహనాలను సీజ్ చేయాలని అన్నారు. కార్పొరేషన్ పరిధిలో రోడ్లు నాణ్యత లేకుండా ఉన్నాయని, కొత్త రోడ్లు కూడా త్వరగా పాడవుతున్నాయని అన్నారు. నూతనంగా నిర్మించే రోడ్ల నాణ్యత పరీక్షించే వరకు బిల్లుల చెల్లింపు చేయవద్దని అన్నారు. నగరంలో జరుగుతున్న నిర్మాణాల సామాగ్రి, ఇటుకలు, ఇసుక, సిమెంట్ రోడ్ల పై వేసే అవకాశం ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వవద్దని, ఎవరైనా వేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, భారీగా జరిమానాలు విధించాలని, ఈ జరిమానా వార్తలను పత్రికలలో



ప్రచురించాలని, అనుమతులు జారీ చేసే సమయంలోనే దరఖాస్తుదారులకు ఈ అంశాలను తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోడ్డు మీడియన్ దగ్గర మట్టి కుప్పలు తొలగించాలని, నగరంలో స్ట్రీట్ లైట్స్ పని తీరు మానిటర్ చేయాలని అన్నారు. ప్రజలకు సేవ చేసే భావన ఉంటేనే జిల్లాలో ఉండాలని, నగరంలో పారదర్శకంగా సమర్థవంతమైన పాలన అందించాలని, రూల్స్ ను అతిక్రమించి ఇష్టారీతిన వ్యవహరిస్తే వేటు తప్పదని, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, తనకు పని కంటే ఎవరు ముఖ్యం కాదని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇన్చార్జి మునిసిపల్ కమీషనర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ గత సమీక్షలో తీసుకున్న నిర్ణయాల మేరకు ప్రతి డివిజన్ కు పారిశుధ్య ప్రణాళిక, కార్పొరేషన్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. డివిజన్ల వారీగా ఖాళీ స్థలాల జాబితా తయారు చేసి చెత్త వేయకుండా ఓనర్లకు నోటీసులు జారీ చేయాలని అన్నారు. ఫిబ్రవరి నెలాఖరు నాటికి షాపింగ్ మాల్స్ లో ర్యాంప్ ఏర్పాటు పూర్తి కావాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ షఫీఉల్లా, ఎస్.ఈ. వి. రంజిత్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ క్రిష్ణాలాల్, ఏ.సి.పి. వసుంధర, ఉద్యానవన శాఖ అధికారిణి రాధిక, శానిటరీ సూపర్వైజర్ సాంబయ్య, రెవెన్యూ అధికారి జి. శ్రీనివాస రావు, ఇన్చార్జి డిసిపి రాజ్ కుమార్, ట్రాఫిక్ ఎస్.ఐ. రవి, మెప్మా పి.డి. మహేందర్, టి.ఎం.సి. సుజాత, బిల్డింగ్, శానిటరీ ఇన్స్పెక్టర్ లు, ఇంజినీరింగ్, తదితరులు, పాల్గొన్నారు.

# త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలి



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

గురువారం నాడు తన ఛాంబర్ లో ఇల్లందు సబ్ డివిజన్ ఇంజనీరింగ్ విభాగము డి ఈ ఏ ఈ లతో డివిజన్లో జరుగుతున్న పనుల పురోగతిపై ఆయన మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు సంబంధించిన పనులు పెండింగ్లో లేకుండా ముఖ్యంగా కిచెన్ షెడ్ డైనింగ్ హాల్ తప్పనిసరిగా నిర్మాణం పూర్తి కావాలని, అలాగే అడిషనల్ క్లాస్ రూములు, పాఠశాలల కాంపౌండ్ వాల్ పనులు పూర్తిస్థాయిలో జరగాలని, వైరాలో గిరిజన భవనం, పాఠశాల డార్మెటరీ నిర్మాణానికి సంబంధించిన పనులు ఫిబ్రవరి 20వ తేదీ నాటికి పూర్తయ్యే విధంగా చూడాలని, పనుల పట్ల నిర్లక్ష్యం వహించే కాంట్రాక్టర్ల చుట్టూ తిరగకుండా వేరే కాంట్రాక్టర్లకు పనులు అప్పగించి పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. గుండాల మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేసే సిబ్బంది నివాసగృహాల పనులు పూర్తయ్యేలా చూడాలని, గిరిజన గ్రామాలలో జరుగుతున్న రోడ్డు పనులు, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం పనులు మార్చి 31 నాటికి పూర్తి కావాలని అన్నారు. పనులు పూర్తయిన వెంటనే దానికి సంబంధించిన ఎంబీఏ రికార్డు వెంటనే కార్యాలయానికి అందజేయాలని, పురోగతిలో ఉన్న పనులు అన్ని పూర్తయ్యే విధంగా చూడాలని అన్నారు. ఆశ్రమ పాఠశాలలు, అంగనవాడి సెంటర్ల మైనర్ రిపేర్లు ఏమైనా ఉంటే దానికి సంబంధించిన ప్రతిపాదనలు తయారు చేసి పనులు ప్రారంభించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, డి ఈ రాజు, ఏ ఈ లు శ్రీకాంత్, హిమజ, విజయ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శుభకార్యాలలో వధూవరులను ఆశీర్వదించిన వరంగల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గురువారం పలు శుభకార్యంలో భాగంగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సురేష్ కూతురి నిశ్చితార్థంలో అచ్చ విద్యాసాగర్ కూతురు వివాహ మహెూత్సవంలో ఇరువురి కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

# కులగణనా తప్పుల తడక... చిత్తు కాగితంతో సమానం

**బలహీన వర్గాల గొంతు కోసిన కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడానికి బీసీలందరం ఏకమవుతాం.**

**మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బీసీ ల పై కాంగ్రెస్ ప్రభుత్వం బుటకపు రీ సర్వే మొండి వైఖరి పై బిఆర్ఎస్ పార్టీ ఆదేశానుసారం ఈ రోజు వరంగల్ తూర్పు లో తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో బీసీకులాల వేదిక కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కాంగ్రెస్ పార్టీ చేసిన మోసలపైన క్లుప్తామైన వివరణ ఇవ్వడానికి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ విధంగా నరేందర్ మాట్లాడుతు%జ%కులగనన సర్వేలో బీసీల జనాభాను దాదాపు ఐదున్నర శాతం తక్కువగా చూపించి బలహీన వర్గాల గొంతు కోయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నది.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కలిపిస్తామనే హామీని కాంగ్రెస్ తుంగలో తొక్కింది.ఈ కులగణన అనేది తప్పుల తడాఖా దీని నివేదిక చిత్తు కాగితం. ఈ కులగణన చివరి నివేదిక లో 22 లక్షల మంది లేనట్టుగా చూపడం దారుణం.బీసీలకు తక్షణమే రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి లేని పక్షం లో బీసీలం అందరూ ఏకమై రేవంత్ ప్రభుత్వాన్ని కూలగొట్టడానికి సిద్ధంగా ఉన్నాం.మీ పార్టీకి సంబంధించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లననే ఇదొక చిత్తు కాగితం ఈ సర్వే బుటకపు సర్వే అని మీ పార్టీ నాయకుడే చెప్పాడు.కామారెడ్డి డిక్లరేషన్ కాంగ్రెస్ వాళ్లే తూట్లు పొడిచారు. చిత్త శుద్ధి ఉంటే రాజ్యాంగం సవరణ సాధ్యమే.

తెలంగాణ లో గ్రామ గ్రామణ వాడ వాడకు హన్మంతుడి గుడి ఏ విధంగా ఉందో అదే విధంగా బీసీ లకు కూడా అడుగు అడుగున కేసీఆర్ ప్రతి సంక్షేమ అభివృద్ధిని బీసీ బిడ్డలకు అభివృద్ధి ఫలాలు అందించాడు.బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో బిఆర్ఎస్ పార్టీ వారికి ప్రతి ఎన్నికల్లో బీసీలకే ఎక్కువ రిజర్వేషన్ లను కేసీఆర్ కేటాయించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేయకుండా బుటకపు సర్వే లు మరియు బుటకపు అబద్ధపు మాటలు చెప్పి ప్రజలను అరిగోస పెడుతున్నారు.వరంగల్ తూర్పులో ఉన్నా ప్రతి బీసీ బిడ్డకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రతి బీసీ బిడ్డ గడప గడప కు తెలిసేలా ఒక నోట్ ను తయారు చేసి పంపిస్తాము. ఈ మోసం ప్రతి బీసీ బిడ్డకూ తెలిసేలా ప్రతి బీసీ బిడ్డా కృషి చేయాలని నరేందర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో 34 వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, మాజీ మార్కెట్ చైర్మన్ టి. రమేష్ బాబు మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకురాలు, యూత్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ ప్రాంగణంలో విస్తృతంగా తులసి మొక్కలు నాటాలి: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ భద్రాచలం అనుబంధ ఆలయం అయిన పర్ణశాల ఆలయమును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ ప్రాంగణం మొత్తం ఔషధ మొక్కలు అయిన తులసి మొక్కలను విరివిగా నాటాలని, అందుకోసం దేవస్థానం వారు సూచించిన ప్రదేశమును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటుగా భద్రాచలం దేవస్థానం ఈవో రమాదేవి , దేవస్థాన ఈ ఈ , పంచాయతీ సెక్రెటరీ పర్ణశాల ఆలయ ఇన్చార్జి పాల్గొన్నారు.